# సింగిల్ పేజీ కథలు

## థాట్ ఆఫ్ ది డే


"సమాజంలో విలువలు చ ్రపోయాయి. ఎల క్ట్రానిక్ మీడియా ప్రభావంలో కుటు బాలు కొట్టుకుపో తున్నాయి. సాంఘిక జీవనం స్వరూ మే పూర్తిగా మారి పోయింది. ఇప్పుడు ఆఫీసులో ఁ ుగురు కూర్చుని చర్చించుకుంటే అదేదో ఖచ్చితం టీవీ సీరియల్ తాలూకు చర్చే తప్ప మరే ప్రఁ జనకరమయినదీ వుండదు. ఇలాంటి కృత్రిమత్వపు ీవితాన్ని పార్రదో లాలి. కుటుంబ సమస్యలకు పరిష్కా ాలు కూడా తెలీని అమాయకత్వంలో భార్యాభర్తలు ద్దరికం లేని జీవి తాల్ని సాగదీస్తున్నారు. అందుకే యి ాళ రిటైరవుతున్న మేనేజర్ లాంటి సహృదయులు, పె లు, సీనియర్ సిటి జన్‌లు యిప్పుడు విస్తృతంగా 'ఫ మిలీ కౌన్సిలింగ్' లాంటి సెంటర్‌లు పెట్టి కుటుంబ న్నింటికి గైడింగ్ పర్సన్‌గా వ్యవహరిస్తే బాగుంటుఁ ె" అంటూ ఆఫీ సులో మేనేజర్ రిటైర్‌మెంట్ ఫంక్ష ో ఆవేదనాభరిత ఉపన్యాసమే చేశాడు వసంత్.

వసంత్ సహృదయుడు. సమ జంలో విలువల్ని కాపాడాలన్న తపన గలవాడు. ఆధు ్క జీవన విధానం గడుపుతున్న సనాతన ఆచార వ్య హారాల్ని, సంస్కృ తిని, సంప్రదాయాల్ని పరిరక్షించుకో వాలన్న ఆశయం కలవాడు. అందుకే ఆ ఆఫీసులో శా ాపరంగా ఉద్యోగ సంఘానికి కూడా నాయకత్వం వ ్తున్నాడు.

అయితే యిలా 'ఉపన్యాసాల ద్వారా ఎన్నిసార్లు ఉద్బోధిస్తే కరడుగట్టిన కాలప్రవాహంలో పరు గులు ిసే ఈ చుట్టూ ఉన్న మనుషులు మారగలరు. ఉద్యోగంలో కలసి పనిచేసే పరిసరాల్లో ఆత్మీయానురా గాలు, సుహృద్భావ వాతావరణం సృష్టించగలం అను కుంటూ నిరంతరం ఆలోచిస్తుండేవాడు.

ఇలా ఉపన్యాసంలో విలువల్ని, సత్సంప్రదాయాల్ని విశ్లేషించి చెప్పినప్పుడు ఆ సభ అయిన వెంటనే అందరు మెచ్చుకోలుగా అభినందించేవారు. మళ్ళీ యధావిధిగా గుడిపూడి జంగాలుగా మరునాటి నుండి ఎవరి ప్రవర్తన వారిదే.

పెద్దబాల శిక్షను, నీతి శతకాల్ని, పంచతంత్రాల్ని చదువుకుని కష్టనష్టాలకోర్చి చదువుకున్న ఒకతరం, హాయిగా యివేవీ తెలీని కాన్వెంటు చదువుల్తో ఉద్యోగా లకొచ్చిన మరోతరం ఇలా రెండురకాల మధ్య అర్థం కాని అంతరాలతో, అంతరంగాలతో ఆ ఆఫీసు ఎప్పుడూ ఉరకలేసే సెల




యేరులా సాగిపోతుంటుంది.

వసంత్‌లో ఏదైనా చేయాలన్న తపన పెరిగిపో తుంది. ఒకే ఒక్కక్షణంలో రోజువారీగా వారికో మంచి మాట ఏదైనా చెప్పాలని దానివల్ల దీర్ఘకాలంలో కొంత ప్రయోజనం కలుగుతుందని ఎంతో ఆలోచించి ఓ నిర్ణ యానికొచ్చాకగానీ అతను ప్రశాంతంగా కునుకు తీయ లేకపోయాడు.

మరునాడు అందరూ ఆఫీసు మెట్లెక్కేప్పుడే ఎదు రుగా 'థాట్ ఆఫ్ ది డే' అనే సన్‌మైక్ బోర్డ్ వెలిసేలా చేసి దానిపై వేమన శతకం నించి వివేకానంద ఫిలాసఫీ వరకు, అన్నమయ్య నుండి అగథాక్రిస్టీ వరకు, కీట్స్ నుండి కృష్ణశాస్త్రి వరకు, చంద్రబాబు నుండి క్లింటన్ వరకు ఆయా సంద ర్భాల్లో వెలువరించిన మంచి కొటేషన్స్ రాయడం మొదలుపెట్టాడు. కొత్తలో వింతగా, తర్వాత్తర్వాత అలవాటుగా, కొన్నేళ్ళకు అది ఖచ్చితంగా చదవందే ఆఫీ సులోకెళ్ళలేనంతగా ఆ 'థాట్ ఆఫ్ ది డే'లోని సూక్తిము క్తావళికి అడిక్ట్ అయిపోయారు.

ఇప్పుడు ఆఫీసంతా పచ్చదనం పరిశుభ్రంలా క్రొత్త దనం వెల్లివిరుస్తుంది. కేవలం సినిమాలు, సీరియల్స్ కబుర్లేగాక పుస్తకాలు, సాహిత్యం గురించిన చర్చలు కూడా విన్పిస్తున్నాయి. ఆదివారాలు స్పెషల్ టీవీ ప్రోగ్రాంకే కాక ఒకరి యిళ్ళకు ఒకరు కుటుంబాలతో వెళ్ళి ఎంజాయ్ చేసే ఫ్రెండ్లీ నేచర్ డెవలప్ అయింది. ఇప్పుడు ఒకరంటే ఒకరికి అభిమానం అల్లుకున్నాక ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ఫ్రెండ్లీ కల్చర్‌కు అలవాటయ్యారు. ఎప్పుడు ఎన్నెన్ని శతాబ్దాల క్రితమో పెద్దలు చెప్పిన మంచి మాటలకు ఎంత శక్తి వుందో 'థాట్ ఆఫ్ ది డే' బోర్డు నిరూపిం చింది. వసంత్ ప్రయోగం ఫలించింది.

-పెరుగు రామకృష్ణ (నెల్లూరు)

☆☆☆

"వెళ్ళొస్తానన్నయ్యా. పాప పెళ్ళికి తప్పక వస్తావు కదూ?" అతని గొంతులో నమ్మకంతో నిండిన కొండంత ఆశ.

"ఉంటాను బావగారు."

నా వెనుకగా నిలబడ్డ మావారితో చెప్పి "అక్కయ్యా! మీ ఇద్దరి రాకకోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటాం" నా రెండు చేతులు పట్టుకుని అర్థింపుగా అంది మా తోడికోడలు.

"పెద్దమ్మా, పెదనాన్నా, నా పెళ్ళికి మీరు రాకపో యారో చూడండి" చనువుతో కూడిన అధికారం. ఆప్యా యతగా తలనిమిరి చిన్నగా నవ్వాను. తనకదేమీ పట్ట నట్టు అదోలా చూస్తుండిపోయారాయన.

మా మరిదిగారు, తోడికోడలు, వాళ్ళమ్మాయి వసుధ ఎక్కిన ఆటో నెమ్మదిగా కదిలిపోయింది. వీధి మలుపు తిరిగేవరకు చేయి ఊపుతూనే వుంది వసుధ. దూరమవుతూ మసక మసకగా కనబడసాగింది నాకా దృశ్యం. అప్రయత్నంగా నా కళ్ళనుండి కన్నీటిచుక్కలు టపటపా బుగ్గల మీద రాలాయి. హృదయం బరువ న్పించింది. పైటచెంగుతో కళ్ళొత్తుకుని వెనుదిరిగాను. అంతవరకు నా వెనుకనే నిల్చున్న ఆయన కనబడలేదు. గబగబ ఇంట్లోకి నడిచాను. హాలులో కూర్చుని పేపరు చదువుతున్నారు. ఏ విధమైన భావం కన్పించలేదాయన ముఖంలో, తొలిసారిగా అన్పించింది.

'ఇంత పాషాణ హృదయం కల మనిషితో ఇన్నేళ్ళా సహజీవనం ఎలా సాగించానా' అని నామీద నాకే

ఏహ్యత కలిగింది.

వంటింట్లోకి వెళ్లాను. "శ్యామలా కాఫీ" అరిచారు హాల్లోంచి. మారు సమాధానం చెప్పకుండానే కాఫీ చేసి తీసుకుని ఆయన దగ్గరకు వెళ్ళాను. కాఫీ కప్పు అందిస్తూ-

"ఏమండీ వసుధ పెళ్ళికి" నే చెప్పే మాట పూర్తికాకుండానే "స్నానానికి వేణ్ణీళ్లు పెట్టు" అంటూ మాట తప్పించారు.

దీర్ఘంగా నిట్టూర్చాను. మనసు మూలలో నిక్షిప్తమైన గతం మెల్లమెల్లగా పైకి రాసాగింది.

అవి నా పెళ్ళైన క్రొత్తరోజులు. అందరి ఆడపిల్లల మాదిరిగానే కోటి కోర్కెలు, కొత్త ఆశలతో అత్తవారింట్లో అడుగు పెట్టాను.

అత్తగారు, మామగారు, మరిది అందరూ నన్ను ఆప్యాయంగా చూసేవారే. కానీ మావారి పద్ధతే ఓ పట్టాన అర్థమయ్యేది కాదు. ఎప్పుడూ తనమాటే నెగ్గాలి, ఆయన చెప్పినట్లే మిగతావారు నడవాలనే ఓ మొండి పట్టుదలగల మనిషి. ఆయన భావాలలోని ఆగ్రహానుగ్రహాల్ని అర్థం చేసుకోవడానికి ఎన్నో అవస్థలు పడాల్సివచ్చింది. పెళ్ళైన ఆరు నెలలకే నేను తల్లిని కాబోతున్నానన్న వార్త నన్ను సంతోషపెట్టగలిగింది. ఆయన్ని మాత్రం కాదు.

"చూడు శ్యామలా మనకంటూ ఓ ఫ్యూచర్ ప్లాన్ లేకుండా పిల్లల్ని కంటూపోతే లైఫ్‌కి అర్థముండదు. అందుకని నువ్వు అబార్షన్ చేయించుకో" పనికిరాని వస్తువునేదో పారేసెయ్ అన్నంత తేలికగా చెప్పారు. కానీ నేను ఒప్పుకోలేదు. ఎంతైనా 'భర్త'కదా, నాచేత సరే అన్పించేవరకు నిద్రపోలేదు. తనమాటే నెగ్గింది. ఓ పసి ఈ లోకం చూడకుండానే అలా ఛిద్రమైపోయింది.

అబార్షన్ తరువాత చాలా అనారోగ్యానికి గురయ్యాను. ఆ టైములోనే నాకు మా 'ఫ్యామిలీ డాక్టర్' ద్వారా ఓ నమ్మలేని నిజం తెల్సింది. నా కడుపులో రూపుదిద్దుకున్నది ఓ ఆడశిశువని, అందుకే నా భర్త నాకు అబార్షన్ చేయించాడని.


మాతృత్వానికి శాశ్వతంగా దూరమయ్యాను. అప్పుడే బయటపడింది నా భర్త స్వభావం.

తానొక 'మగాడి'నన్న అహం అతని నరనరాల్లో జీర్ణించుకుపోయింది. పిల్లలిక కలగరన్న మానసిక వేదన నన్ను నిరంతరం అశాంతికి గురిచేస్తుండేది. చాలాసార్లు ధైర్యం చేసి అడిగాను. "ఏమండీ! మనం ఓ బిడ్డను పెంచుకుందాం" అని. అదేదో మహాపాపమయినట్లు, అలాంటి పని ఛస్తే చేయననేవారు.

ఆ తరువాత మా మరిదికి వివాహం జరగడం, సంవత్సరంలోపే ఓ పాప పుట్టి పురిటిలోనే కన్నుమూయడం జరిగింది. పాప చనిపోయిన తర్వాత మా తోడికోడలు మానసికంగా చాలా కృంగిపోయింది. ఆమె మళ్ళీ మామూలు స్థితికి రావాలంటే ఓ పాపను పెంచుకోవడం తప్పనిసరి అని మానసిక వైద్యులు తేగేసి చెప్పారు. అందుకే ఓ పాపను, అనాథ శరణాలయం నుండి పెంపకానికి తీసుకున్నారు- మా మరిది, తోడికోడలు.

ఆరోజు నాకు బాగా గుర్తు, తొలిసారిగా ఆ పాపను తీసుకుని మా ఇంటికి ఇద్దరూ వచ్చారు. తమ్ముడు చేసింది వెధవ పని అని గుమ్మంలోనే నిలదీసి మళ్ళీ నీ ముఖం నాకు చూపించవద్దంటూ, అది ఎలాంటి అక్రమ సంతానమో, అలాంటి పిల్లను నా యింట్లోకి రానిస్తే.. నా ఇల్లే కళంకిత మవుతుందంటూ నానా దుర్భాషలాడి

# విముక్తి



ముఖం మీదే తలుపేశారు మావారు.

అత్తయ్య, మామయ్య ఎంత నచ్చజెప్పినా వినలేదు. నేనా పరిస్థితిలో ఎటూ చెప్పలేక మౌనం వహించాను.

ఒకటే మూస జీవితం. ఆయనకు ఆఫీసు, ఇల్లు. తనకు అనుగుణంగా నడుచుకుంటూ ఒద్దికైన గృహిణిగా నేను. కానీ.. ఇన్నాళ్ళకు మళ్ళీ ఎదిగిన కూతుర్ని తీసుకుని పెళ్ళికి ఆహ్వానించడానికి వచ్చారు మా మరిది, తోడికోడలు. వారెంతగా ఆయనతో కలవడానికి ప్రయత్నించినా తన నుండి ముభావమే వారికెదురయింది. వాళ్ళున్న రెండు రోజులు "పెద్దమ్మా పెద్దమ్మా" అంటూ ఎంత హడావుడి చేసింది, కుందనపు బొమ్మలా వుంది వసుధ. మనసంతా ఓ రకమయిన సంతృప్తి.

"శ్యామలా! శ్యామలా" వీధిలో నుండి ఆయన గొంతు విన్పించేసరికి గతంలో నుండి బయటపడ్డాను. వెళ్ళి తలుపు తీశాను.

మౌనంగా వంట చేయడానికి ఉపక్రమించాను. భోజనం వడ్డిస్తూ "ఏమండీ! మనం వసుధ పెళ్ళికి వెళ్దామా?" అడిగాను. ఒకలాంటి తెగింపు నాలో మొదలయింది.

విసురుగా చూశారు.

"ఏంటీ వాళ్ళు వచ్చి వెళ్ళిన దగ్గర్నుండి వసుధా, వసుధా అని తెగ ఇదయిపోతున్నావు. అదేదో నీకు కన్న కూతురయినట్టు. వాళ్ళు పిలవడమూ బాగుంది, నీవు తగుదునమ్మా అంటూ వెళ్ళడానికి సిద్ధపడ్డం బాగుంది. పిలవడానికి వాళ్ళకు సిగ్గులేకపోతే, వెళ్ళడానికి నీకు సిగ్గు ఉండక్కర్లేదా? వాడొక పెళ్ళాంచాటు మొగుడు. ఎవర్తో కనిపారేసిన అనాథను..."

"ఆపండి" గట్టిగా అరిచాను.

చాన్నాళ్ళుగా నాలో అణగద్రొక్కబడిన ఆవేశం పెల్లుబికింది. మొండిధైర్యం నాలో, నా మాటల్లో.

"ఎన్నాళ్ళిలా ప్రవర్తిస్తారు? మీ అహం.. అహంకారంతో ఎంతమంది మనసుల్ని గాయపరుస్తారు. నాకూ ఓ మనసుందని, దానికి కొన్ని అభిరుచులు, అభిప్రాయాలు ఉంటాయని వాటిని తెలుసుకోవడానికి ఏనాడైనా ప్రయత్నించారా? ఆమెకు ఓ వ్యక్తిత్వం ఉంటుందని దాన్ని గౌరవించాలని మీకు తెలుసా? ఏమన్నారూ.. ఎవర్తో కనిపారేసిన అనాథ! అనాథలు కూడా మనుషులేనండీ. గిరిగీసుకున్న మీ ప్రవర్తనతో ఎవర్నీ దరి చేరదీయకుండా, మీరూ నిజమైన అనాథగా బ్రతుకుతున్నారు. కేవలం కంటేనే కన్నబిడ్డలు కాదండీ, వాళ్ళు మాత్రం ఏం తప్పు చేశారు? తన భార్య ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ఓ దిక్కులేని బిడ్డకు 'అమ్మా, నాన్నా' అయ్యారు. అంత మాత్రానికే మీ తమ్ముడు పెళ్ళాం చాటు మొగుడయ్యాడా? భార్యాభర్తలన్నాక వారి వారి మాటలకు, అభిప్రాయాలకు ఒకరినొకరు విలువ నిచ్చుకుంటూ నడుచుకున్నప్పుడే అనుబంధం బలపడుతుంది. అంతేకానీ ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ అనుకుంటే సమస్యలు ఎప్పటికీ సమస్యలుగానే ఉండిపోతాయి" నిట్టూరుస్తూ ఆగాను.

నానుండి ఏనాడూ ఎటువంటి 'ప్రతిఘటన' ఎదుర్కోని ఆయన ఈ హఠాత్పరిణామానికి అవాక్కయ్యారు.

గబగబ అక్కడనుండి బెడ్రూంలోనికి నడిచాను. ఎదురుగా డ్రెస్సింగ్ టేబుల్‌పై 'వసుధ' పెళ్లి శుభలేఖ. రెండు చేతులతో ఆప్యాయంగా ముద్దుపెట్టి గుండెలకు అదుముకున్నాను.

ఎన్నో ఏళ్ళుగా నా మనసులో పేరుకుపోయిన భావావేశం బయటపడి స్వేచ్ఛా విహంగంగా ఉంది మనసు. బీరువా తెరిచి పెళ్ళికి కావలసిన బట్టలు సర్దుకోవడం మొదలుపెట్టాను, ప్రయాణానికి సిద్ధమవుతూ...

ఇప్పుడు ఆయన ఏమన్నా ఎదిరించే ధైర్యం, తెగువ నాలో వున్నాయి. నేను నాటి 'భావదాస్యానికి', నేటి 'ఆధునికతకు' మధ్య ఊగిసలాడుతున్న అభ్యుదయం వైపు అడుగులు వేయాలనుకుంటున్నదాన్ని.

-కొప్పల పద్మావతి (విశాఖపట్నం)